


చివరి గింజ వరకు కొంటాం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 11 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

# పేదలకు తీరనున్న సొంతింటి కల

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు న్యాయం

## ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**ప్రజాపక్షం /హాలియా:** సొంత ఇంటి కోసం కలలు కంటున్న పేద ప్రజల ఆశలు తీర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను అందిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలంలోని కొరివేనిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ సొంత ఇంటి కల నెరవేరుస్తుందని ఆశతో ఉన్న పేద ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమ ప్రభుత్వం ఆ దిశగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఎంపీడీవో సుజాత, పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, కర్ణాటి లింగారెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలకు శంకుస్థాపన**

**ప్రజా పక్షం/తిరుమలగిరి సాగర్:** మండలంలోని నాయకుని తండాలో పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా ఎంపికైన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి భూమి పూజ చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ దేననిన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ఒక్క ఇంటిని కూడా నిర్మించిన పాపాన లేదని, డబుల్ బెడ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా ఈ మండలాన్ని భూసమస్య పై రాష్ట్రంలోనే స్పెషల్ డ్రైవ్ క్రింద ఎంపిక భాగంగా త్వరలో గిరిజన రైతులు పట్టా సర్టిఫికెట్ అందజేస్తారనిన్నారు. విద్యుత్ కొరత కై నాయకుని తండాలో నూతన సబ్ స్టేషన్ నిర్మిస్తామని రైతులకు హామీనిచ్చారు. త్వరలో మారుమూల ప్రాంత గిరిజన రైతులకు ఇబ్బందులు కలగకుండా నూతన ఐకేపీ సెంటర్ ను ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, పి డి రాజకుమార్,కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మార్కెట్ వైట్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ ఎంపీడీవో మల్లేశ్వర్, తాసిల్దార్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# ఐకెపి కేంద్రంలోని ధాన్యానికి బాధ్యత ప్రభుత్వ అధికారులదే

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఐకెపి ధాన్యాన్ని రాసులుగా పోసి రోజులు గడుస్తున్నకాంటాలు వేయకుండా కాలయాపన చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని సల్కునూరు ఐకెపి కేంద్రాన్ని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, సీనియర్ నాయకులు కనకయ్య మద్దిరాల రంగారెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం వస్తే ఐకెపి కేంద్రంలోని ధాన్యం అంతా తడిస్తే నష్టపోయేది రైతులేనని అధికారులకు ఎందుకు అర్థం కావట్లేదని అన్నారు. రాశులపై ఎలాంటి రక్షణ లేకుండా పుట్లకొద్ది ధాన్యం ఎడారిలో పడిఉన్నా కాంటా వేయకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నరని ప్రశ్నించారు, ఐకెపి కేంద్రంలో పోసిన ధాన్యం అనుకోకుండా వర్షం వచ్చి రైతు నష్టపోకుండా ఉండాలంటే వెంటనే కాంటాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు మద్దిరాల రంగారెడ్డి మద్దిరాల వెంకటరెడ్డి,రైతులు రోశయ్య, సత్యం, సైదులు, యశోద,లింగమ్మ, లక్ష్మమ్మ, కళమ్మ ,రేఖ ఎల్లయ్య, రాణమ్మ ఉన్నారు.

# శోభాయమానంగా స్వర్ణగిరీశుడి నిత్య కల్యాణం



## స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి ఘనంగా తిరుప్పావడ సేవ

## స్వర్ణగిరిలో 3600 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరణ

## మాడ వీధుల్లో సుభాయ మానంగా శ్రీనివాసుడి తిరి వీధి ఉత్సవ సేవ

**ప్రజాపక్షం/భువనగిరి :** కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలు కొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. గురువారం సందర్భంగా సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. స్వర్ణగిరీశునికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో స్వామివారికి అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతర హితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానందకరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ, గోపికృష్ణలు తెలిపారు.



## సిసిరోడ్డు పనుల పరిశీలన

**ప్రజాపక్షం/మునగాల:** సిసిరోడ్డు పనులు జరిగేటప్పుడు కాంట్రాక్టర్ చాల జాగ్రత్తగా నాణ్యత ప్రమాణాలతో సిసిరోడ్డు వేయాలని పంచాయతీరాజ్ ఎఇ వసంత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి లు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో జరుగుతున్న సిసిరోడ్డు పనులను వారు పరిశీలించి మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో భాగంగా తనవంతు అన్ని విధాలుగా సహయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ల వెంకటరెడ్డి, నర్రా శ్రీనివాసరెడ్డి, బాదె యర్రయ్య, రాంపంగు సైదులు, తాళ్లపాక బ్రహ్మం, దేశిని శ్రీను, కందుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/మునగాల:** దారా శ్రీనివాస్ మృతి చాల బాధకరమని మునగాల మండల తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్ లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని దార శ్రీనివాస్ నివాసంలో దశ దినకర్మలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. దారా శ్రీనివాస్ ఉద్యోగంలో చేరినప్పటి నుండి అందరితో అప్యాయంగా పలకరించే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు ఎంపీడీవో భూపాల్‌రెడ్డి, మునగాల ఆర్ ఐ రామారావు, పవన్, మండల పరిషత్ ఉద్యోగులు, తహసిల్దార్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద ప్రయాణికులు కోసం కేహెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బీఆరెస్ జిల్లా నాయకులు కోరె భిక్షపతి, కురెళ్ళ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య, జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్, యాస ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ముత్యం గౌడ్‌కు నివాళులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండలంలోని ఉప్పలపహడ్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ఆకుల ముత్యం గౌడ్ దశదిన కార్యక్రమంలో భాగంగా మండల నాయకులు పాల్గొని వారి ఫోటోకి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, లగ్గాని రమేష్ గౌడ్, నాయిని నర్సింహా రెడ్డి,పెసరు గోపాల్ రెడ్డి, కల్వల అంజయ్య, యువజన నాయకులు బెజ్జనబోయిన మహేష్, నిమ్మనగోటి గణేష్, ఆకుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు పాల్పడొద్దు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** విద్యార్థులు పొగ త్రాగడం, మద్యం సేవించడం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సూచించారు. చెడు అలవాట్లు జీవితాన్ని ప్రభావితం చేయవచ్చని హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్టూడెంట్ అఫైర్స్ ఆధ్యర్యంలో గురువారం జరిగిన కౌన్సిలింగ్ సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు సాధ్యమైనంత వరకు వాహనాల వినియోగాన్ని తగ్గించాలని, సెల్ ఫోన్ వాడకాన్ని కచ్చితంగా పరిమితం చేయాలని చెప్పారు. మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించడానికి పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవాలన్నారు. ప్రతి విద్యార్థి కూడ సామాజిక, మానసిక, భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతు లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ- 2లో పోషణ పక్వాడ కార్యక్రమం



**ప్రజాపక్షం/వలిగొండ :** గర్భిణిలకు మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమని ఐసిడిఎస్ వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ గోద ధనమ్మ అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం 2లో అంగన్వాడీ టీచర్ గునుగుంట్ల బాల విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్త్రీ తాను గర్భిణీ అని తెలిసినప్పటి నుంచి పుట్టిన బిడ్డ రెండేళ్ల వయస్సు వచ్చే సమయాన్ని మొదటి 1000 రోజులు అంటారన్నారు. ఈ సమయంలో గర్భిణిలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. రోజు ఆహారంలో వీటిని తీసుకోవాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా షహీన్, తల్లులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండల కేంద్రంతో పాటు మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులకు దాన్యము అన్ని మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. కేంద్రంలో రైతు సీరియల్ నెంబర్ను నమోదు చేయాలని, సీరియల్ ప్రకారము కాంటవేయాలనీ కేంద్రంలో రైతులకు నీడ సౌకర్యం ఉండేలా చూడాలని కమిటీ సభ్యుల సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద, అఖిల పక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్, జె.నగేష్, యాస ఇంద్రారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, కోరె బిక్షపతి, గడ్డం దశరథ గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా టౌన్ మిషన్ కోఆర్డీనేటర్ శ్వేత అన్నారు. గురువారం పట్టణంలోని 4వ వార్డు దుబబ్బతండాలో ఏర్పాటు చేసిన ఎస్ఎల్ఎఫ్2 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోకుండా కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఓ ఉమారాణి, ఐకెపి కేంద్రం నిర్వహకులు ధరావత్ నాగు నాయక్, ఆర్పిలు ఎల్లోరా, వాల్యా నాయక్, పీకా నాయక్, వెంకన్న, మోతీలాల్, తులసిరాం, భిక్షం, చారి, పాండు, పోర్యా, రవి, లాకు నాయక్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్‌లో: మండలంలోని గాజుల మల్కాపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ధరావత్ లాలు నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఓ అనిల్ కుమార్, ఎఈఓ స్వప్న, పిఎసిఎస్ డైరెక్టర్ రవి, పిఎసిఎస్ సిఈఓ సోమ్లా నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

**చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**ప్రజాపక్షం/మోతె:** రైతులు పండించిన పంటలో చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నామవరం ఎక్స్ రోడ్డు, సిరికొండ, ఉండ్రుగొండ, నర్సింహాపురం, బుర్కచర్ల, రాంపురం తండాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ పిఎసిఎస్ చైర్మన్ కొండపల్లి వెంకట్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బాణాల అనంతరెడ్డి, దోసపాటి ఉపేందర్, ఎఓ అరుణ, ఎపిఎం వెంకటయ్య, ఆర్ఐ రమేష్ పాల్గొన్నారు.



## జీతం కోసం ప్రైవేట్ టీచర్ ధర్నా

**ప్రజాపక్షం/సూర్యాపేట:** రెండు నెలల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌కె ప్రైవేట్ పాఠశాల ఎదుట ఉపాధ్యాయుడు గురువారం ధర్నా చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌కె పాఠశాలలో మద్దిరాల మండలం పోలుమల్లకు చెందిన ఆదిరెడ్డి ఇంగ్లీష్ బోధిస్తున్నా రు. గత సంవత్సరం జూన్‌లో పాఠశాలలో చేరగా నెలనెలా వేతనా లు ఇవ్వకపోవడంతో కుటుంబం గడవక కష్టం కావడంతో మా ర్చి 24 నుండి పాఠశాలకు వెళ్లడం మానేసి జీవనోపాది కోసం సు తారీ పనులకు వెళ్తున్నట్లు బాధితుడు ఆదిరెడ్డి తెలిపారు. ఫిబ్రవరి నెల, మార్చి 24తేదీ వరకు తనకు సుమారు రూ. 18వేల వేతనం రావా ల్సి ఉండగా యాజమాన్యం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. జిల్లా అధికారులు పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకొని తన వేతనం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.



## అనసూయమ్మ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/మునగాల:** జూలకంటి అనసూయమ్మ మృతి బాధకరమని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన సిపిఎం మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి తల్లి జూలకంటి అనసూయమ్మ అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. ఈ సందర్భంగా ఆమె మృతదేహంపై పూలమాలలువేసి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనసూయమ్మ ఆనాటి కాలంలో సిపిఎం పార్టీలో చురుకుగా పనిచేశారని అన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట గోపి, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, జూలకంటి విజయలక్ష్మి , షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం సొంపంగు నర్సయ్య, తుమ్మల సతీష్, షేక్ ఖాదర్, మారం వెంకట రెడ్డి, సొంపంగు గురవయ్య, కరుణాకర్‌రెడ్డి, వెంకన్న, ఉయ్యాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ రీడింగ్ హాళ్ల సందర్శన



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పట్టణంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవెస్ చిస్తి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్‌లు పాత జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని, సింగన్నగూడెం హౌసింగ్ బోర్డ్ కాలనీలో నీ పబ్లిక్ రీడింగ్ రూమ్స్ సందర్శించారు. అక్కడ ఉన్న సమస్యలను వార్డు సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుధీర్, భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, 10వ వార్డ్ అధ్యక్షులు మహమ్మద్ అమానతుల్లా, అరాల రాజశేఖర్ రెడ్డి, సర్వేశం, పిన్నింటి బలరాం రెడ్డి, కవిత, రాజు పాలడుగు శేఖర్, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం తనిఖీ



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండల పరిషత్ కార్యాలయాన్ని జెడ్పి సీఈవో శోభారాణి ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై, రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల నమోదుపై చర్చించారు. ఆమె వెంట ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీఓ పద్మావతి, లోకేశ్వర్ రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## 12న బిఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

**ప్రజాపక్షం/చండూరు:** ఈ నెల 12వ తేదిన చండూరు మండల కేంద్రంలోని కస్తాల రోడ్‌లో గల భారతీచంద్ర గార్డెన్‌లో మధ్యాహ్నం ఒంటి గంటకు బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంను ఏర్పాటు చేయడం జరుగుతుందని బిఆర్‌ఎస్ చండూరు మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న , పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మునుగోడు మాజీ ఎంఎల్‌ఎ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. సమావేశానికి బిఆర్‌ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు అందరూ తప్పకుండా హాజరై సమావేవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/చండూరు:** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపరవైజర్ యాదమ్మ అన్నారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని ఇడికూడ , శిర్ధపల్లి అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీలకు ,బాలింతలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి, శోభ , రాజేశ్వరి, పంచాయితీ కార్యదర్శి కిరణ్ కుమార్ , శరత్ బాబు ,అంజయ్య, ఏఎన్ఎం మహేశ్వరీ ,జ్యోతి, పద్మ పక్రాబేగం , అనిత ,కీర్తి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వరమ్మ మృతి బాధాకరం

**:మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** గుడిపల్లి మండలంలోని రోళ్ళకల్లు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి తల్లి నిమ్మల రామేశ్వరమ్మ మృతి బాధాకరమని ఆపార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం రోళ్ళకల్లు గ్రామంలో రామేశ్వరమ్మ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్ల రామేశ్వరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.రామేశ్వరమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఏల్లురి వల్లపు రెడ్డి ,అర్వపల్లి నరసింహ,ఎర్ర యాదగిరి, గోలిగిరి,బొడ్డుపల్లి మహేందర్ ,రామవత్ దామోదర్,వెంకట్,సైదులు,వంశి ,రమేష్,ప్రదీప్ తదితరులు ఉన్నారు .



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం



**ప్రజాపక్షం/చండూరు :** చండూరు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఆర్డీఓ శ్రీదేవి అన్నారు. గురువారం చండూరు మున్సిపాలిటీలోని అంగడిపేట మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఆర్డీఓ శ్రీదేవి పిఏసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మావెంకన్నతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మధ్య దళారుల చేతులో మోసపోకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర పొందాలని రైతులకు సూచించారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ కు 2320 ,బి గ్రేడ్‌కు 2300 రూపాయలు ధరను ప్రభుత్వం ప్రకటించినందున నాణ్యతతో కూడిన వరిధాన్యం తేమ 17శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ధాన్యంను విక్రయించే సమయంలో ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్ , బ్యాంక్ ఎకౌంట్ జీరాక్స్ కాఫీలను సంబందిత అధికారికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధార్ దశరథ, ఏఓ రేవతి, , ఏఈఓ శోభ , డైరెక్టర్లు బోడ ఆంజనేయులు ,కట్ట బిక్షం , డోలే నర్సాజీ,సంఘం సెక్రటరి పాల్వాయి అమరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలములోని రైతు సేవ సహకార సంఘం శివన్నగూడ ఆధ్వర్యంలో శివన్నగూడ, ఖుదాబాక్స్ పల్లి రెండు వద్ద కొనుగోలు కేంద్రాలను గురువారం రైతు సేవ సహకార సంఘం శివన్నగూడ చైర్మన్ బాలం నరసింహ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, తాసిల్దార్ బి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, పాల్వాయి అనిల్ రెడ్డి, మేతరి యాదయ్య, వెన్నమనేని రవీందర్రావు, సంఘం డైరెక్టర్లు మాతంగి నరసింహ, నవీన్, జమ్ముల వెంకటేష్ గౌడ్, సిబ్బంది, అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కొండూరులో పోషణ్‌అభియాన్



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలములోని కొండూరు గ్రామంలో గురువారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ముమ్మడి యశోద మాట్లాడుతూ మహిళలు శిశు సంరక్షణ, పోషణ, వంటి వాటిపై దృష్టి సారించాలని గర్భిణీలు ప్రెగ్నెన్సీ మొదలు నుండి డెలివరీ తర్వాత బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు పోషణ కలిగిన ఆహారము ఆకుకూరలు, పండ్లు, తీసుకోవాలన్నారు. బిడ్డకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత, వెయ్యి రోజులు కడుపులో ఉన్నప్పటినుండి రెండేళ్లు నిండే వరకు బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. వేగంగా పెరుగుతారని 80 మెదడు అభివృద్ధి ఈ వేయి రోజులలోనే పూర్తి అవుతుందని రోగ నిరోధక శక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని తల్లులకు వివరించారు. గర్భిణీగా ఉన్నప్పటికీ అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాకొండ శోభ, స్కూల్ టీచర్ ఉమాదేవి, తల్లులు. చిన్నారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/చండూరు/గట్టుప్పల :** గట్టుప్పల మండలంలోని తేరటప్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంను రైతులు వినియోగించుకోవాలని చండూరు ఆర్డీఓ శ్రీదేవి, పిఏసిఎస్ చైర్మన్ ,డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మావెంకన్న అన్నారు. గురువారం వారు తేరటప్‌ల్లిలో చండూరు పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పారంభించి మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను మధ్య దళారులకు అమ్ముకొని మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం తేమ శాతం 17లోపు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతు ఆధార్ కార్డు, రైతు పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ ఖాతా బుక్ జీరాక్స్ కాఫీలను అదుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల తహసీల్ధార్ రాములు , ఎంపిడిఓ మాధవరెడ్డి, ఏఓ చంద్రిక , ఏఈఓ రాకేష్ , సంఘం డైరెక్టర్లు అచ్చిన శ్రీనివాసులు , చెరుపల్లి ఆంజనేయులు , సంఘం కార్యదర్శి పాల్వాయి అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ బహిరంగ సభకు తరలి రావాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**నెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ ఎస్ రజతోత్సవ బహిరంగ సభ కు అన్ని గ్రామాలు, వార్డుల నుంచి పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఈనెల 13 న పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, బొర్ర సుధాకర్, రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, తండు సైదులు గౌడ్, కరీం పాషా, బోనగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మైక్ సెట్ బహుకరణ



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలోని 16వ వార్డు అర్బన్ కాలనీలోని శ్రీ మరకత శివలింగేశ్వర స్వామి దేవాలయంకు మేడబోయిన ప్రభాకర్ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ జీ ఫౌండేషన్ ద్వారా దేవాలయంకు మైక్ సెట్ బహుకరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్బన్ కాలనీ ప్రజలు అందరూ ఒకటిగా కలిసి గుడి నిర్మాణం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు ఉడత భాస్కర్, యాట వెంకటేష్, నరాల మహేష్, కాలనీ బిజెపి నాయకులు గుళ్లన తిరుమలేష్, పెంటబోయిన నాగరాజ్, వీరేష్, మాతంగి ఆనంద్, బండారి కార్తీక్, దేవాలయం సభ్యులు శివ పాల్గొన్నారు.

## ధరలు తగ్గించాలని రాస్తారోకో



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలోగురువారం మండలంలోని గొట్టిపర్తి గ్రామంలో మహిళలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోపగాని రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు బర్ల సోమన్న, నాయకులు హరిబాబు, దూదిగాని లింగయ్య, నాలి మురళి, తాళ్ళపల్లి యాకయ్య, చిట్టి,సాలమ్మ పాల్గొన్నారు.

## సమాజ సేవలో ముందుంటాం: చావా



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** సమాజ సేవలో ముందుంటం అని ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ అన్నారు. భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ డాక్టర్ చావా ఆశ్లేష కుమార్తె తొమ్మిదవ పుట్టినరోజు సందర్భంగా భువనగిరి పట్టణంలోని గ్రంథాలయంలో అక్కడికి వచ్చు విద్యార్థుల సౌకర్యార్థం తమ చావ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చావా లింగారావు సతీమణి అనురాధ చేతుల మీదగా రెండు ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్ చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతన ప్రమోద్ కుమార్ హాజరయ్యారు. తదనంతరం చిన్నారి ఆకృతి చేతుల మీదుగా జగదేవ్పూర్ చౌరస్తా వద్ద పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి నిత్యం త్రాగునీటి వసతిని కల్పిస్తున్నట్లు డాక్టర్ చావా రాజ్ కుమార్ తెలియజేశారు.



## సన్న బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నిరుపేదల ఆకలి తీర్చేందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పలు చోట్ల సన్న బియ్యం లబ్ధిదారుల ఇండ్లలో ఆయన ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా పేద ప్రజలు తాము సన్న బియ్యంతో భోజనం చేస్తున్నామని సంతోషంగా చెప్తున్నారని అన్నారు. పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## గోడ పత్రికల అవిష్కరణ



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** బిఆర్ ఎస్ పార్టీ రజోత్సవ ఉత్సవాలలో భాగంగా చలో వరంగల్ గోడ పత్రికలను అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద గల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారి వల్లపు రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మునగాల అంజిరెడ్డి ,అర్వపల్లి నరసింహ, ఎర్ర యాదగిరి,శ్రీను,గోలి గిరి,బొడ్డుపల్లి మహేందర్,సుధాకర్ గౌడ్,దామోదర్,వెంకన్న ,హనుమా నాయక్,ప్రదీప్,బాలు తదితరులు ఉన్నారు.

## ఆడపిల్లలకు కరాటే ముఖ్యం



**ప్రజాపక్షం/అనంతగిరి:** బాలికలకు ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని శాంతినగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. పురుషోత్తంరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో బాలికలకు ఆత్మరక్షణకై రాణి లక్ష్మి బాయి రక్షణ పరిరక్షణ సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆడపిల్లలో కరాటే ధైర్యం ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థులు పెంకులు పగులకొట్టి తమ ప్రతిభను చాటారు. ప్రతి ఆడపిల్లలకు ఇప్పుడున్న సమాజంలో కరాటే గాని, మార్షల్ ఆర్ట్స్ ఖచ్చితంగా అవసరమన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చాంపులాల్ మహారాజ్ జాతర





**ప్రజాపక్షం/చివ్వెంల:** మండలంలోని లక్ష్మీ నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గుడితండాలో గిరిజనులఆరాధ్యదైవం శ్రీ శ్రీశ్రీ చాంపులాల్ మహారాజ్ పండుగ మహోత్సవాన్ని గురువారం గిరిజనులు సాంప్రదాయపద్ధతిలో వైభవంగా నిర్వహించారు. గిరిజన భక్తులు భక్తిశ్రద్ధలతో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.
శ్రీ చాంపులాల్ మహారాజ్ జాతరలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాంపులాల్ మహారాజ్ చల్లని చూపుతో జిల్లా ప్రజలు, గిరిజనులు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జీవన్ రెడ్డి, మాజీ ఎంపిపి రౌతు నర్సింహ్మారావు, ఎల్ఎన్ రావు, నెమ్మాది భిక్షం, బాబు, నాగు నాయక్, అనిల్ పాల్గొన్నారు.

**దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషి**
150 సంవత్సరాల చరిత్ర కలిగిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ చాంపులాల్ మహారాజ్ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం, పర్యాటశాఖ నుండి కోటి రూపాయల నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పర్యాట అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శ్రీ చాంపులాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజనులు, జిల్లా ప్రజలు చాపులాల్ మహారాజ్ చల్లనిచూపుతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపాఆరు. ఆయన వెంట శ్రీ ఉంద్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ రాంమూర్తి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, వల్దాసు దేవేందర్, యాట ఉపేందర్, సైదిరెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, ధరావత్ వీరన్న నాయక్, ధర్మ నాయక్, అనిల్, మోహన్, నాగు పాల్గొన్నారు.

## మార్కులు వద్దు... గ్రేడింగ్ ముద్దు



**ప్రజాపక్షం/భువనగిరి :** పదవ తరగతి ఫలితాలను పాత పద్ధతి, గ్రేడింగ్ విధానం లో విడుదల చేయాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.పగిడాల జలందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భువనగిరిలో గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఈఓకు మెమో రెండం ఇచ్చారు. పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడింగ్ పద్ధతిని ఎత్తివేసి మార్కులు ఇవ్వడం వల్ల కార్పొరేట్ స్కూల్స్‌కు లబ్ధి చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు గత సంవత్సరం గ్రేడింగ్ పద్ధతిని అనుసరించి అదేవిదంగా చదవడం జరిగిందన్నారు. విద్య సంవత్సరం మొదటి నుండి గ్రేడింగ్ పద్ధతిలో చదివిన విద్యార్థులు ఆకస్మాతుగా మార్కుల విధానంగా మార్చడం శోచనీయం అన్నారు. గ్రేడింగ్ పద్ధతిలో 90 పైన మార్కులు వచ్చిన విదర్థులందరికి ఒకే గ్రేడింగ్ ఇవ్వడం వల్ల నిరుత్సాహం చెందకుండా ఉంటారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీస్మార్ట్ సభ్యులు మిర్యాల దుర్గాప్రసాద్, బట్టి రెడ్డి రవీందర్ రెడ్డి, తోటకూరి యాదయ్య, నోముల బస్వా రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర ఇప్పించడంలో ప్రభుత్వాలు విఫలం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇప్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంతో కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర అందించడంలో ప్రభుత్వాలు విఫలయ్యాయని అన్నారు. మిల్లుల వద్ద అధికారుల పర్యవేక్షణ లోపంతో మిల్లర్లు రైతులకు తక్కువ ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని అన్నారు.ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించినప్పటికీ కొనుగోలు ప్రక్రియ చేపట్టకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కేంద్ర పెంచిన వంట గ్యాస్ ధరలతో పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరపల్లి వెంకటేశ్వర్లు, జగదీశ్చంద్ర, రవినాయక్, పాండు, రామ్మూర్తి, అంజాద్, గోవర్ధని, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, రామారావు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ముఖ్యమంత్రి సహాయ నిధి కార్పోరేట్ వైద్యం పొందలేని పేద వర్గాలకు వరం లాంటిదని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న అన్నారు. దేవులపల్లి గ్రామానికి చెందిన ఐదుగురికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.60లక్షల విలువైన చెక్కులను గురువారం ఆయన లబ్ధిదారులకు అందచేసి మాట్లాడారు. సబ్బండ వర్గాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు జరుపుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజామన్ననలను పొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబటి రాము, నగేష్‌యాదవ్, గణేష్, సంతోష్, అంబటి కృష్ణ తదితరులు ఉన్నారు.



## కవిత బిసిలకు క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ఢిల్లీలో బీసీలకు స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పోరుగర్జన సభను ఉద్దేశించి అదొక తుఫలు దీక్ష అని అనుచిత వ్యాఖ్యలు చేసిన కల్వకుంట్ల కవిత ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని యావత్ బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే పది సంవత్సరాల కాలంలో మీ తండ్రి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ ఒక్కనాడయినా బీసీల గురించి, పూలే విగ్రహం గురించి మాట్లాడినారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకుని వృద్ధురాలు మృతి



**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపురం స్టేజివద్ద గుడ్డేటి నర్సమ్మ(60) బదవారం రాత్రి రోడ్డు దాటుతుండగా భువనగిరి నుండి మోత్కూరు వైపు వెళ్తున్న టిజి 08 డి 2795 నెంబర్ గల కారు డికోట్టడంతో అక్కడికక్కేడే మృతి చెందినట్లు మోటకొండూరు ఎస్ఐ నాగుల ఉపేందర్ తెలిపారు. కారు డ్రైవర్ ఓరుగుంట్ల సూరజ్ పరారిలో ఉన్నట్లు, నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు, మృతురాలి కుమారుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.
**కొండపురం గ్రామస్తుల ధర్నా..** మోటకొండూరు మండలంలోని కొండపురంలో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గడ్డెటి నర్సమ్మ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కొండాపురం గ్రామస్తులు, బందువులు రాయిగిరి మోత్కూర్ ప్రదాన రోడ్డు పై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా యాదగిరిగుట్ట ఏసిపి రమేష్, మోటకొండూరు ఎస్ఐ ఉపేందర్‌లు రంగంలోకి గ్రామస్తులు, స్థానికులతో మాట్లాడిబాదితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ధర్నాను విరమింపజేశారు.

## గోకారంలో గావ్ చేలో కార్యక్రమం

**ప్రజాపక్షం/వలిగొండ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా వలిగొండ మండలం గోకారం గ్రామంలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గావ్ చేలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ హాజరై గ్రామంలో ర్యాలీగా బయల్దేరి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, తదుపరి అంగన్వాడి కేంద్రం, పాఠశాల సందర్శన, బ్యాంకు అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తొందరగా సాంక్షన్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుని ఆదేశానుసారం అందరం కష్టపడి పని చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, కార్యక్రమం కన్వీనర్, కో కన్వీనర్లు దంతూరి సత్తయ్య, కందుల తానేష్, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మంద నరసింహ పాల్గొన్నారు.







## సిఎం సహాయ నిధి వరం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ముఖ్యమంత్రి సహాయ నిధి కార్పోరేట్ వైద్యం పొందలేని పేద వర్గాలకు వరం లాంటిదని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న అన్నారు. దేవులపల్లి గ్రామానికి చెందిన ఐదుగురికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.60లక్షల విలువైన చెక్కులను గురువారం ఆయన లబ్ధిదారులకు అందచేసి మాట్లాడారు. సబ్బండ వర్గాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు జరుపుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా మన్ననలను పొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ అంబటి రాము, నగేష్‌యాదవ్, గణేష్, సంతోష్, అంబటి కృష్ణ ఉన్నారు.

## జార్జిరెడ్డికి ఘన నివాళి




**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** ఏప్రిల్ 14న ఉస్మానియా అరుణ తార, చేగువేరా కామ్రేడ్ జార్జి రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని మహాత్మాగాంధీ యూనివర్సిటిలో గురువారం పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పిడిఎస్‌యు నాయకులు హర్షవర్ధన్ మాట్లాడుతూ జార్జిరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా ఎదిగాడు, సామాజిక న్యాయం కోసం ,దళితుల , గిరిజనుల హక్కుల కోసం పోరాడడని వివరించారు. సమాజంలో అన్యాయాలను ప్రశ్నించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మధు, తరుణ్, రవికుమార్, ఉదయ్, సాయి తేజ, సాయి గణేష్, సందీప్ తదితరులు పాల్గోన్నారు.

## హాస్టల్‌లో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం

**ప్రజాపక్షం/ నార్కట్‌పల్లి :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో హాస్టల్ డైరెక్టర్ కి హాస్టల్ సమస్యలను నిరసిస్తూ వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు హనుమాన్, మోహన్ మాట్లాడుతూ యూనివర్సిటీలోని హాస్టల్స్‌లో త్రాగునీరు , క్లీనింగ్ , నూతన మెస్ బిల్డింగ్ మరికొన్ని సమస్యలతో విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారని అన్నారు. కావున హాస్టల్ లో విద్యార్థులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపట్లాల్సి వస్తాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు విజయ్ , వెంకట్, ప్రత్యూష, శ్రీనందిని, తరుణ్, సాయి, వెంకట్, మహేష్ పాల్గొన్నారు.

## శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** పట్టణానికి చెందిన శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలో తమ ప్రతిభను చాటారని స్కూల్ ప్రిన్సిపాల్ నవనీత తెలిపారు. విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ మెడల్స్‌తో పాటు సర్టిఫికేట్స్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏజియం సుధాకర్, కోఆర్డినేటర్ ఎం ఎస్ ఆర్,అకడమిక్ డీన్ పరుశరాములు ,ఒలంపియడ్ ఇంచార్జి సత్యనారాయణ లు పాల్గోన్నారు.

## ఉద్యాన, కూరగాయల పంటలకు 100శాతం రాయితీ



**ప్రజాపక్షం/వేములపల్లి:** ఉద్యాన కూరగాయ పంటలు ఆయిల్ ఫామ్ తోట పెంపకం దారులకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని ఉద్యాన శాఖ మండల అధికారి నసీమా అన్నారు.గురువారం మండలంలోని మొల్కపట్నం,సల్కునూరు గ్రామాలలో ఆయిల్ ఫామ్, మామిడి బత్తాయి తోటలను పరిశీలించారు.మొల్కపట్నం లోని నామిరెడ్డి శ్రీనివాసరెడ్డి మామిడి తోటనూ,తోటలో అంతర్భాగంగా ఉన్న వంకాయ పంటను పరిశీలించారు, ఆయా పంటలకు తగిన జాగ్రత్తలను సూచించారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం మార్చి ఫీట్ కు 50 శాతం డ్రిప్పులకు ,100 రాయితీ, ఎస్‌సి,ఎస్‌టి లకు , బీసీ చిన్న కారు రైతులకు 90 రాయితీ ఇస్తుందని అన్నారు ,పండ్ల తోటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం 40 నుండి 50 శాతం రాయితీ అందిస్తుంది అన్నారు , ఆయిల్ ఫామ్ తోటలు వేములపల్లి మండలంలో 95.33 ఎకరాలలో సాగులో ఉన్నట్లు ఆయిల్ ఫామ్ తోటల సాగుకు ప్రభుత్వం మొక్కలకు డ్రిప్పులకు బిందు సేద్య పరికరాలకు నాలుగు సంవత్సరాల వరకు మెయింటినెన్స్ రాయితీ ఇస్తుందని అన్నారు, ఆయిల్ ఫామ్ చేస్తున్న రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆసక్తి ఉన్న రైతులు మండల ఉద్యాన శాఖ అధికారిని నేరుగా కలవచ్చని అన్నారు. రైతు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి కాంటాలు వేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ నత్తనడకగా సాగుతుందన్నారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల వల్ల వర్షాలు వచ్చి తమ ధాన్యం తడుస్తుందనే ఆందోళనలో రైతులు ఉన్నారని వెంటనే కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి కాంటాలు వేసి తరలించాలన్నారు. లేనట్లయితే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, పాపయ్యగౌడ్, గోలి మధుసూదన్ రెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, ఇటికాల జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అక్రమ మోటర్లు తొలగింపు



**ప్రజాపక్షం/మానవపాడు:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల గత శుక్రవారం రోజు మిషన్ భగీరథ వాటర్ కి సంబంధించిన మోటార్లు, ఫ్లో కంట్రోల్ వాల్ తీసినవారి పైన చర్యలు తీసుకోవాలి అని నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి, మిషన్ భగీరథ ఏఈ వెళ్లి మండల పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ దరఖాస్తు ఇవ్వడం జరిగింది. స్పందించిన మండల పోలీస్ యంత్రాంగం గురువారం నారాయణపురం గ్రామానికి ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ చేరుకున్నారు. చేరుకున్న అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి నిరంజన్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మిషన్ భగీరథ ఏఈ రఘువేంద్ర గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. తనిఖీ చేస్తున్న క్రమంలో మిషన్ భగీరథ పైపు లైన్ కొళాయి నీటి కనెక్షన్‌లకు అక్రమంగా కరెంట్ మోటర్లను కొందరు అమర్చి నీటిని ట్యాంపరింగ్ చేయడం జరిగిందన్నారు. మరి కొందరు ఫ్లో కంట్రోల్ వాల్ ని తీసివేశారు. వీరిని కూడా హెచ్చరించి మళ్లీ మా సిబ్బందితో వాల్ ని పెట్టించాయి గ్రామంలో ఇలాంటి అతి తెలివి తేటలు ఏ ఒక్కరు కూడా ప్రదర్శించరాదని కోరారు. మీరు ఇలాంటి పనులు చేస్తే మిగత వారికి మిషన్ భగీరథ నీలను పూర్తి స్థాయిలో మేము ఏలా అందించగలము అన్నారు. కోళాయి నీలు రానివారు గ్రామ పంచాయతీ కార్యదర్శి మీద వాటర్ లైన్ మేన్ మీద నీ మీద నుండి పడుతున్నారు. ఆపై మండల జిల్లా స్థాయిలో కలెక్టర్ కు ఫిర్యాదులు చేస్తున్నారు. కావునా ఇలాంటి దుర్ఘటనలకు చోటివ్వకూడదని గ్రామస్తులందరికీ మరో సారి హెచ్చరికలు జారీ చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయపడిన పోలీస్ కానిస్టేబుల్లకు మండల గ్రామ పంచాయతీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ హాలియా:** వివిధ సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ని లబ్ధి పొందిన లబ్ధి పొందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులనుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాపల వెంకన్న, మహమ్మద్ అక్బర్, లింగాల ప్రభాకర్ పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తుర్కలషాపురం, బ్రహ్మణపల్లి, సుద్దాల, అనంతారం, మర్రిపడిగ గ్రామాలలో పిఏసిఎస్ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళను గురువారం ప్రారంభించడం జరిగింది. గుండాల పిఏసిఎస్ కేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు అంజయ్య, ఐలయ్య, ఉప్పలయ్య, శ్రీనివాస్, విద్యాసాగర్‌రెడ్డి, పెంటమ్మ, బిక్షం, సిఈవో నాగయ్య, సిబ్బంది హన్మంతు, సోములు, ప్రదీప్ రైతులు పాల్గొన్నారు.

## పూజిత జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి, దేవరకొండ పార్‌బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకటేశ్వర్లు సరిత దంపతుల కుమార్తె సముద్రాల పూజిత జన్మదిన వేడుకలను గురువారం మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ బధిరుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సుమారు 100 మంది బధిర విద్యార్థులకు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, ఊరే నరేష్, పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్, ఇంచార్జీ సురేష్‌కుమార్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ చంద్రయ్య, ఆఫీస్ ఇంచార్జీ సైదానాయక్,సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి చారిత్రాత్మకమైందని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.సలీం అన్నారు. గురువారం 39వ వార్డు ఇన్‌చార్జి సుల్తానతో కలిసి అశోక్‌నగర్‌కు చెందిన లక్ష్మమ్మ, నాగమణి ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలో పదిలంగా ఉంటుందన్నారు. నిరుపేదలు రెండు పూటలు కడుపునిండా భోజనం చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలందరు మద్దతుగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రామనర్సమ్మ, దైద నాగమణి తదితరులు ఉన్నారు.

## బాలింతలు ఆరోగ్యంపై శ్రద్ధ



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పట్టణంలోని ఆరవ అంగన్వాడి కేంద్రం లో పోషణ పక్షం కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు , బాలింతలకు , రక్తహీనతకు గల కారణాలు, ఎనీమియా లోపం వల్ల కలిగే అనర్ధాలు ఎనీమియా ను నివారించడానికి తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి , ఆరోగ్యం విషయంలో వారికి తగిన సలహాలు సూచనలు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరిత, ఎఎన్‌ఎమ్ గీత , అంగన్వాడి సిబ్బంది విజయలక్ష్మి , ఉమా లు పాల్గోన్నారు.

# రైతులు నేరుగా మామిడికాయలు అమ్ముకునేలా చర్యలు

**-రోటరీనగర్ వ్యాపార ప్రాంగణంలో మార్కెట్ ఏర్పాటు పరిశీలన**
**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రైతులు తాము పండించిన నాణ్యమైన ఆర్గానిక్ మామిడి కాయలను నేరుగా రైతు మార్కెట్‌లో విక్రయించేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఖమ్మం రోటరీ నగర్ వ్యాపార ప్రాంగణాన్ని పరిశీలించారు. మామిడి సీజన్‌లో భాగంగా తాత్కాలిక మామిడి మార్కెట్ ఏర్పాటుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న మార్కెట్ ప్రాంగణాన్ని ఆర్గానిక్ మామిడి పండ్ల విక్రయం కోసం ఏర్పాటు చేయాలన్నారు. ప్లాట్‌ఫాంకు , మార్కెట్‌కు పెయింటింగ్ వేసి వారం రోజుల్లో అందుబాటులోకి వచ్చేవిధంగా చూడాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మామిడి కాయలు పండించే రైతులు సొంతంగా, నేరుగా విక్రయించేందుకు సౌకర్యంగా ఉండాలని ఆర్గానిక్ మామిడి మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మార్కెట్‌లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని దళారులకు, మధ్యవర్తులకు అవకాశం ఇవ్వవద్దన్నారు. ఖమ్మం జిల్లా చుట్టు పక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని తెలిపారు. అప్పుడు రైతులకు ఆదాయంతో పాటు స్థానిక ప్రజలకు తాజా పండ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, బిసి సంక్షేమ అధికారి జ్యోతి, జిల్లా సహకార అధికారి గంగాధర్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్

**- ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు**

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేసవి సెలవుల నేపధ్యంలో మైనర్లు వాహనాలు నడపకుండా ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరిగాయని వీటిని నివారించేందుకు స్పెషల్ డ్రైవ్‌లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మైనర్లు ద్విచక్ర వాహనం, కార్లు నడుపుతూ పట్టుబడుతున్నారన్నారు. గతంలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే జరిమానా విధించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేసేవారమని ఇప్పుడు ఆటువంటి పరిస్థితులు లేవన్నారు. ఇకపై మైనర్లు పట్టుబడితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరుపరచడం జరుగుతుందన్నారు. ఫలితంగా శిక్ష, జరిమానా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులే తమ పిల్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా కొందరు యువకులు తమ ద్విచక్ర వాహనాలకు కంపెనీలు ఇచ్చిన సైలెన్సర్లు తొలగించి మోడిఫైడ్ సైలెన్సర్లు బిగించి భారీ శబ్ధాలు, హారన్ మోతలతో పాదాచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిబంధనల మేరకు నెంబర్‌ప్లేట్, సైలెన్సర్ లేనివాహనాలను సీజ్‌చేసి కేసులు నమోదుచేస్తామన్నారు. సదరు వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దుచేస్తూ సదరు రవాణా అధికారులకు సిఫార్స్ చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని విజ్ఞాప్తి చేశారు.

# మహా యోధుడు రజబ్ అలీ

**ప్రజాపక్షం/ఇల్లందు:** సుధీర్ఘకాలం శాసన సభ్యుడిగా పనిచేయటమే కాక ఆంధ్ర మహాసభ తెలంగాణ సాయుధ పోరాటం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాలు రజబ్‌అలీని మహాయోధుడిగా నిరూపించాయని సీపీఐ రాష్ట్ర సమితి, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య పేర్కొన్నారు. మహమ్మద్ రజబ్ అలీ 29వ వర్ధంతిని గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర సమితీ సభ్యులు కె.సారయ్య మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పాపటపల్లిలో జన్మించి విద్యాభ్యాసం పూర్తి చేసుకుని జిల్లాలోని ఊట్కూరు గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి అనంతరం ఉపాధ్యాయ వృత్తిని వదిలి, హైదరాబాద్‌లోని ప్రభుత్వ ప్రెస్‌లో తెలుగు ఉర్దూ అనువాదకుడిగా పనిచేశారని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లాలోని వివిద నియోజకవర్గాల నుంచి ఏడు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికై జిల్లా రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఇల్లందు ప్రాంతంలో అనేక పర్యాయాలు స్థానిక సమస్యలు, సింగరేణి కార్మికుల సమస్యలపై




స్పందిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, మండల కార్యదర్శి ఉడత ఐలయ్య, గుగులోత్ కృష్ణ, బొప్పిశెట్టి సత్యనారాయణ, మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీను పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు మేయర్ పునుకొల్లు నీరజ గురువారం పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఆర్థిక సాయం కోసం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సిఫారసు మేరకు ఖమ్మం కార్పోరేషన్ లోని రాజన్నపేట కాలనీ నందు లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, తోట ప్రసాద్, అబ్దుల్ రెహ్మాన్, గోరేమియా, లక్ష్మ ణ్, షరీఫ్, రఫీ, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య రోడ్డు వివాదాన్ని పరిష్కరించిన ఐటిడిఎ పిఓ



**ప్రజాపక్ష/ దుమ్ముగూడెం :** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలోని ఏకలవ్య మోడల్ స్కూల్ రోడ్డు వివాదాన్ని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రాహులు తహశీల్దార్ అశోక్ కుమారు లు గురువారం సమస్యను పరిస్కరించారు. ఈ రహదారి పూర్వం నుండి ఉందని స్మశాన వాటిక , గోదావరి కి మార్గం ఉందని గ్రామస్తులు వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా పాఠశాల నిర్మాణం కోసం 8 .12 గుంటల భూమిని కేటాయించారని అందులో బాగంగానే ఈ రోడ్డుకి చెందిన స్థలం ఉందని సదరు పాఠశాల కాంట్రక్టర్ తెలిపారు. కాగ అక్కడ ఉన్న స్థలాన్ని పూర్తి స్థాయిలో సర్వే చేయించగా మొత్తం 8. 26 గుంటలు స్థలం తేలింది. దీంతో వారికి కేటాయించిన భూమికంటే అధనంగా ఉండటంతో రోడ్డు ఇరు వర్గాల వారు వాడు కోవాలని పివో తెలిపారు.లేదంటే ప్రక్కన ప్రభుత్వ భూమి ఉందని గ్రామస్థులకు పాఠశాల కు ఇబ్బంది లేకండా ఉండాలంటే మరో రోడ్డు నిర్మాణం చేసి గ్రామస్తులకు ఇవ్వాలని వారిని ఆదేశించారు. గ్రామస్తులను రోడ్డు గురించి అడ్డు కోవద్దని వారికి పివో తెలపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కల్లూరి వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఆహ్లాదాన్ని పంచుతున్న వాక్‌వే..

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇరువైపులా పచ్చటి చెట్లు, పూలు, పరిశుభ్రతతో ఆ వాక్‌వే నడక దారులను ఆకట్టుకుంటుంది. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వేణుగోపాల నగర్ వాక్‌వే ఇప్పుడు నడక దారులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. వాక్‌వేకు ఇరువైపులా పచ్చటి చెట్లు, వివిధ రకాల పూలతో దర్శనమిస్తున్నాయి. వాక్‌వేలో నిరంతరం పారిశుధ్య లోపం లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో ఇప్పుడు ఆ వాక్‌వే పచ్చదనం, పరిశుభ్రతతో వెల్లివిరిస్తుంది. వాక్‌వే నిర్వహణ పట్ల, ఉదయం, సాయంత్రం ఆహ్లాదకర వాతావరణంలో వ్యాయామంతో పాటు సరదాగా గడిపేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నేడు ఖమ్మంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ టౌన్ 2 ఏడిఈ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని ఖానాపురం సబ్ స్టేషన్ నుంచి మమతరోడ్డు సబ్ స్టేషన్‌కు కొత్త లైన్ వేస్తున్నందున ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. రోటరీనగర్, ఇందిరానగర్, శ్రీనగర్ కాలనీ, వైరా రోడ్డు ఏరియాల్లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని తెలిపారు. బుర్హాన్‌పురం సబ్ స్టేషన్ పరిధిలోని రామాలయం ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఖమ్మం టౌన్ 1 ఏడిఈ ఒక ప్రకటనలో తెలిపారు. మామిళ్లగూడెం, రామాలయం సెంటర్, గాయత్రి భవన్, శ్రీ కన్వెక్షన్ హాల్, కూరగాయల మార్కెట్, డిఆర్‌డిఏ కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. 33కెవి మంచుకొండ ఫీడర్ మెయింటినెన్స్‌లో భాగంగా ఉదయం తొమ్మిది గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మంచుకొండ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. కోటపాడు, చిమ్మపుడి, పాపటపల్లి ఏరియాల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## సన్నబియ్యం పేదలకు వరం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పేదలకు వరమని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. గురువారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 42వ డివిజన్ నిజాంపేటలో సన్నబియ్యం లబ్దిదారులు సయ్యద్ సుల్తానా ఇంట్లో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల భోజనం చేశా రు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గౌస్‌పాషా, నాయకులు శేషగిరి, సయ్యద్ గౌస్, షౌకత్, రషీద్, పర్వీన్, నజీమా తదితరులు పాల్గొన్నారు.

## రెతులకు గుర్తింపు కార్డులు పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రైతు బజార్‌లో ఎంపిక చేసిన రైతులకు మేయర్ పునుకొల్లు నీరజ గురువారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కార్పోరేషన్ పరిధిలోని 44వ డివిజన్ శ్రీరాం నగర్ నందు పునః ప్రారంభించిన రైతుబజార్ నందు ఎంపిక చేసిన రైతులకు మేయర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు నేరుగా తమ పంటను విక్రయించేందుకు వీలుగా రైతుబజార్‌ను ఈ ప్రాంతంలో పునః ప్రారంభించినట్లు తెలిపారు. దళారులకు ఎట్టి పరిస్థితుల్లో రైతుబజార్‌లో అవకాశం ఇవ్వవద్దన్నారు. చుట్టు పక్కల ప్రాంతాల రైతులు రైతుబజార్‌కు వచ్చి కూరగాయలు విక్రయిస్తే వారికి మంచి ధర లభించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/వైరా:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా గాప్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా వైరా టౌన్ నందు మండల బిజెపి క్రియాశీల సభ్యుల సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బండారి నరేష్ పాల్గొని కార్యకర్తలకు సూచనలు, సలహాలు ఇచ్చి దిశా నిర్దేశం చేశారు. అనంతరం 195వ బూత్ నందు బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా టౌన్ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, చింతనిప్పు రామారావు, ఓర్సు శ్రీనివాస్, పల్లపాటి వెంకటేష్ యాదవ్, చెరుకూరి కృష్ణారావు, అనిల్, మాదినేని సత్యనారాయణ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.